నమస్తే తెలంగాణ
వికారాబాద్
I | హైదరాబాద్, సోమవారం 2 సెప్టెంబర్ 2024 | VIKARABAD

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, సెప్టెంబర్ 1 : భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు సహకరించాలన్నారు. నదులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాటి వద్దకు ఎవరూ వెళ్లొద్దన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయొద్దని.. కల్వర్టులు, బ్రిడ్జిల దగ్గర రోడ్లు దాటేందుకు యత్నించొద్దన్నారు. పాత, శిథిలావస్థకు చేరిన ఇండ్లలో నివసించే వారు తక్షణమే వాటి నుం చి వచ్చి ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లో ఆశ్రయం పొందాలన్నారు. కరెంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు.

వికారాబాద్ జిల్లాలో అలుగు పారుతున్న శివసాగర్ చెరువు



మొయినాబాద్ : అమ్డాపూర్‌లో ఉధృతంగా ప్రవహిస్తున్న ఈసీ వాగు

కొడంగల్‌లో వరద నీటిని పరిశీలిస్తున్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్, సెప్టెంబర్ 1 : ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో ఆదివారం ఆయన కొడంగల్‌లో పర్యటించి ఇబ్బందు లు తలెత్తిన ప్రాంతాలను పరిశీలించారు. పట్టణ శివారులోని గాడిబావి దగ్గరలోని కొడంగల్ పెద్ద చెరువుతోపాటు కాల్వ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా బాలాజీ నగర్ వీధిలోని వరదను, కోస్గి రోడ్డులో పర్యటించి వరద నీటి పరిస్థితులను సమీక్షించారు. భారీ వర్షంతో నీటి ఉధృతి అధికంగా ఉందని.. అధికారులు అప్ర మత్తంగా ఉండాలన్నారు. రోడ్లపై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు ఎస్పీ నారాయణరెడ్డి, తసీల్దార్ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

షాద్‌నగర్ రూరల్ : పొంగిపొర్లుతున్న అయ్యావారిపల్లి వాగు

కుండపోత

ధారూరు : రుద్రారం, నాగసముందర్ రోడ్డుపై పారుతున్న వరద నీరు

అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. ఎడతెరిపి లేని వర్షంతో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా లు తడిసి ముద్దవుతున్నాయి. చెరువులు, కుంటల్లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండడంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మూసీ, ఈసీ వాగు లు, కాగ్నా నది ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అక్కడక్కడా పంట పొలాలు నీట మునిగాయి. పట్టణాలు, పల్లెల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జనం ఇండ్లకే పరిమితమయ్యారు. ప్రజా రవాణా స్తంభించిం ది. ఆదివారం రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా సరాసరి 86.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నందిగామలో అత్యధికంగా 137.2 మి.మీ.ల వర్షం కురిసింది. జిల్లావ్యాప్తంగా 27 మండలాల్లోనూ ఆశించిన మేరలో వర్షపాతం నమోదైంది. ప్రస్తుత వర్షాలు మెట్టపంటలకు మేలు చేకూర్చేలా ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రెండు రోజులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భారీ వర్షం

- పొంగిపొర్లుతున్న మూసీ, ఈసీ వాగులు.. ఉధృతంగా కాగ్నా నది
- చెరువులు, కుంటల్లోకి భారీగా చేరుతున్న వరద నీరు
- రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సరాసరి 86.7మి.మీ.ల వర్షపాతం నమోదు
- అత్యధికంగా నందిగామలో 137.2మి.మీల వర్షం
- రోడ్లపైకి నీరు ప్రవహించడంతో పలుచోట్ల రవాణాకు అంతరాయం
- పాక్షికంగా ధ్వంసమైన కొన్ని ఇండ్లు

రంగారెడ్డి, సెప్టెంబర్ 1(నమస్తే తెలంగాణ) : జిల్లావ్యాప్తంగా కరువు తీరా వర్షాలు కురుస్తున్నాయి. కంటిపై కునుకులేకుండా చేస్తున్న వర్షాలతో ప్రజలు చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. వర్షం నీటి తో పలు చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల పరిధిలో ని మూసీ, ఈసీ వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కాల్వల్లోకి భారీగా వర్షం నీరు వచ్చి చేరుతున్నది. అక్కడక్కడా పంట పొలాలు సైతం నీటి మునిగాయి. పల్లెలు, పట్టణాలు అన్న తేడా లేకుండా వీధులన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాం తాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఆదివారం సెలవు కావడంతో ఉద్యోగులు, విద్యార్థులు ఇండ్లకే పరిమితమయ్యారు. కేశంపేట మండలంలోని కాకునూరు గ్రామంలో వర్షానికి మల్లేశ్ అనే వ్యక్తి ఇల్లు కూలింది. కొందుర్గు మండలంలోని విశ్వనాథ్‌పూర్, తంగేళ్లపల్లి గ్రామాల మధ్య వాగు ఉప్పొంగడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఫరూఖ్‌నగర్ మండలంలోని అయ్యవారిపల్లి, చించోడు గ్రామాల మధ్య వాగు ఉధృతం గా ప్రవహిస్తుండడంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. కేశంపేట మండలంలోని తొమ్మిదిరేకుల, లింగంధన, ఏలూరు గ్రామాల మధ్య, నందిగామ మండలంలోని అంతిరెడ్డిగూడ, నర్సప్పగూడ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పత్తి, కందులు, ఆముదం, జొన్న వంటి పంటలకు ఈ వర్షాలు అనుకూలంగా ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రంగారెడ్డి జిల్లాలో నమోదైన వర్షపాతం

శంకర్‌పల్లి	84.8
శేరిలింగంపల్లి	67.7
గండిపేట	68.7
రాజేంద్రనగర్	54.7
బాలాపూర్	66.6
సరూర్‌నగర్	58.3
హయత్‌నగర్	67.7
అబ్దుల్లాపూర్‌మెట్	73.6
ఇబ్రహీంపట్నం	77.4
మంచాల	81.8
యాచారం	79.3
మాడ్గుల	70.8
ఆమనగల్లు	123.2
తలకొండపల్లి	134.0
కేశంపేట	134.2
కడ్తాల్	97.7
కందుకూర్	77.5
మహేశ్వరం	81.9
శంషాబాద్	59.2
మొయినాబాద్	70.7
చేవెళ్ల	99.4
షాబాద్	113.8
కొత్తూరు	90.5
నందిగామ	137.2
ఫరూఖ్‌నగర్	105.7
కొందుర్గు	85.7
చౌదరిగూడ	78.8

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఏదైనా విపత్తు ఎదురైతే సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ శశాంక ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా వర్షం నీరు పారే ప్రాంతాల్లో మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలను అందుబాటులో ఉంచారు. లోతట్టు ప్రాంతాల్లో పర్యవేక్షణ కోసం విధిగా ఒక అధికారి ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే సంప్రదించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 040-23237 416ను అందుబాటులో ఉంచారు. ముంపు ముప్పు ఉన్న ప్రాం తాల ప్రజలను ప్రసార మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేలా ఏర్పాట్లు చేశారు. వ్యాధులు ప్రబలకుండా, తాగునీరు కలుషిత కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవ డంతోపాటు, అన్ని పీహెచ్‌సీల్లో మందు లు అందబాటులో ఉండేలా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టింది.

కడ్తాల్ : సాలార్‌పూర్ గ్రామంలో వానకు కూలిపోయిన ఇల్లు

వికారాబాద్ జిల్లాలో మూసీ పరవళ్లు

షాద్‌నగర్‌టౌన్: గండిపడిన బొబ్బిలి చెరువు కట్ట

తాండూరులో ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు

మత్తడి దుంకుతున్న చెరువులు, ప్రాజెక్టులు

వికారాబాద్ : రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి వికారాబాద్ జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుకుండలా మారి మత్తడి దుంకుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి రోడ్లపై పారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ వర్షానికి వికారాబాద్ అనంతగిరి కొండల్లో వాటర్‌ఫాల్స్ పెద్ద ఎత్తున వచ్చాయి. వికారాబాద్ పట్టణంలో వరద నీరు ఉధృతంగా పారడంతో వికారాబాద్ నుంచి గెరిగెట్‌పల్లి వెళ్లే రోడ్డును పోలీసులు నిలిపేశారు. శివసాగర్ చెరువు నిండి అలుగు పారుతున్నది. ధన్నారం, చిట్టంపల్లి వాగులు పొంగిపొర్లడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. గోధుమగూడ రైల్వేబ్రిడ్జి వద్ద నీరు పారడంతో సర్పన్‌పల్లి, ధ్యాచారం, గొట్టిముక్కల గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయింది. అదేవిధంగా రాజీవ్ గృహకల్పలో వాన నీరు వెళ్లేందుకు సరైన కాల్వలు లేకపోవడంతో రోడ్ల పక్కన ఉన్న హోటళ్లలోకి నీరు చేరింది. గృహకల్పలోని పలు ఇండ్లల్లోకి నీరు చేరడంతో కాలనీ వాసులు అవస్థలు పడ్డా రు. కొత్తగడి, బూర్గుపల్లి, కామారెడ్డిగూడ, గోధుమగూడ గ్రామాల్లో ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ధారూరు మండలంలోని రుద్రారం, నాగసముందర్ రోడ్డుపై వరద నీరు ఉధృతంగా పారడంతో పోలీసులు రాకపోకలను నిలిపేశారు. ఆ ప్రాంతాన్ని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఆర్డీవో వాసుచంద్ర, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎస్ఐలు పరిశీలించారు. మర్పల్లి మండలంలోని సిరిపురం, తిమ్మాపూర్ వాగులు, బంట్వారం మండలంలోని నూరుల్లాపూర్ వాగులు వరద నీటితో ప్రవహించడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాగ్నా, కాకరవేణి నదులు ఉధృతంగా పారడంతో తాండూరులోని లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లల్లో కి నీరు చేరింది. పెద్దేముల్ మండలంలో కొన్ని ఇండ్లు కూలిపోయాయి. దోమ మండలంలోని పెద్ద చెరువులోకి వర్షపునీరు చేరడంతో మత్తడి దుంకుతున్నది. బొంరాస్‌పేట మండలంలోని మదన్‌పల్లి సమీపంలో చిన్న వాగు ప్రాజెక్టు అలుగు పారుతుండగా.. అటువైపు వచ్చిన ఓ లారీ ఆ వాగులో పడిపోయింది. పలు చోట్ల రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. కొడంగల్‌లోని పెద్ద చెరువు కాల్వ తెగడంతో పంట పొలాల్లోకి నీరు చేరింది. జాతీయ రహదారి పనులతో కొడంగల్, మహబూబ్‌నగర్ రోడ్లపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఉధృతంగా పారుతున్న వరద నీటిని కలెక్టర్ ప్రతీక్‌జైన్ పరిశీలించారు. మరో రెండు, మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే కలెక్టరేట్‌లోని టోల్‌ఫ్రీ 08416242136 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచిస్తున్నారు.

వికారాబాద్ : గొట్టిముక్కల చెరువు నిండి అలుగు పారుతుండడంతో రాకపోకలు నిలిపేసిన పోలీసులు

వికారాబాద్ జిల్లాలో నమోదైన వర్షపాతం

మండలం	మి.మీటర్లు
చౌడాపూర్	94.5
కోట్‌పల్లి	65.3
బంట్వారం	47.9
వికారాబాద్	79.1
బషీరాబాద్	106.4
పూడూరు	73.2
మోమిన్‌పేట	99.7
యాలాల	107.1
తాండూరు	102.2
దోమ	94.2
దుద్యాల	96
పెద్దేముల్	72.4
కొడంగల్	122.6
దౌల్తాబాద్	109.2
కులకచర్ల	104.1
పరిగి	40.1
మర్పల్లి	34.2
ధారూరు	80.4
బొంరాస్‌పేట	88.4
నవాబుపేట	81.8

విద్యార్థినులకు అండగా ఉంటాం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

విద్యార్థినులు భోజనం చేస్తుండగా, వారితో కూర్చొని మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 1: పాలమాకుల కస్తుర్బాగాంధీ హాస్టల్ విద్యార్థినులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు హామీఇచ్చారు. మండలంలోని పాలమాకుల కస్తుర్బాగాంధీ హాస్టల్‌ను స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి ఆయన ఆదివారం సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారికి మౌలిక వసతులు అందుతున్నాయా? లేదా..? అని ఆరా తీశారు. విద్యార్థినులతో దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామన్నారు. మరోసారి ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థినులు భోజనం చేస్తుండగా వారికి వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. వారితోపాటు డైనింగ్ హాల్‌లో కూర్చొని ధైర్యం చెప్పారు. మీకు ఎలాంటి ఇబ్బందులొచ్చినా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు విద్యతోపాటు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన తాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గురుకులాన్ని సందర్శించిన వారిలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ తన్వీరాజు, చంద్రారెడ్డి, రాజు, రవీందర్ తదిరులున్నారు.

సగం మందికే మాఫీ..

- బొంరాస్‌పేట ఎస్‌బీఐలో రుణాలు తీసుకున్న రైతులు 3372 మంది
- రుణమాఫీ అయింది 1902 మందికే ..
- అర్హతలున్నా మిగిలిన వారికి వర్తించని ప్రక్రియ
- బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతున్న అన్నదాతలు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 1 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేసిన పంట రుణాల మాఫీ ప్రహసనంగా మారింది. 2018 డిసెంబర్ నుంచి 2023 డిసెంబర్ 9 మధ్య కాలంలో పంట రుణాలు తీసుకున్న రైతులకు రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సర్కారు ప్రకటనతో తాము తీసుకున్న పంట రుణాలు మాఫీ అవుతాయని రైతులు ఎంతో సంబురపడ్డారు. తీరా రుణమాఫీ జాబితాలను చూసి హతాశులవుతున్నారు. జాబితాల్లో తమ పేరు లేకపోవడంతో రైతులు బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అన్ని అర్హతలున్నా తమకు ఎందుకు మాఫీ వర్తించలేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొంరాస్‌పేట ఎస్‌బీఐ పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన 3,372 మంది రైతులు రూ.38.09 కోట్ల పంట రుణాలు తీసుకున్నారు. వీరిలో మొదటి విడతలో 965 మంది రైతులకు రూ.5.79 కోట్లు, రెండో విడతలో 551 మందికి రూ.6.16కోట్లు, మూడోవిడతలో 386 మంది రైతులకు రూ. 5.79 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. మూడు విడతల్లోనూ కలిపి 1,902 మంది రైతులకు రూ. 17. 74 కోట్ల పంట రుణాలు మాఫీ అయ్యాయి. ఇంకా 1,472 మంది రైతులకు మాఫీ కావాల్సి ఉన్నది. అన్ని అర్హలున్నా పంట రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులు పట్టుకుని అధికారుల చుట్టూ తిరుగుతున్నా రు. వ్యవసాయాధికారులు మాత్రం ఆధార్ కార్డు నంబర్, బ్యాంకు అకౌంట్ నంబర్ తప్పుగా నమోదు కావడంతోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. రైతు లు మాత్రం రుణమాఫీ ప్రక్రియ అస్తవ్యస్తం గా ఉన్నదని మండిపడుతున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకటించినట్లు రైతులందరికీ ఎలాంటి నిబంధనలు, షరతుల్లేకుండా పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

బొంరాస్‌పేట ఎస్‌బీఐ

ఎందుకు కాలేదో తెలియడం లేదు..

పంట రుణాలు మాఫీ అవుతాయని ఎంతో ఆశగా ఉన్నా. బొంరాస్‌పేట ఎస్‌బీఐ బ్యాంకులో నేను రూ.1,50,000, నా కొడుకు రూ.40 వేలు పంటల సాగు కోసం తీసుకున్నాం. ప్రభుత్వం ప్రకటించిన మూడు విడతల్లోనూ మా రుణాలు మాఫీ కాలేదు. అన్ని అర్హతలున్నా ఎందుకు కాలేదో తెలియడంలేదు. ప్రభుత్వం ప్రకటించినట్లు రైతులందరికీ రూ. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేయాలి. **-చాందీబాయి, బుర్రితండా, బొంరాస్‌పేట**

మూడు జాబితాల్లోనూ పేరు రాలేదు..

పంట రుణాల మాఫీ ప్రక్రియ సక్రమంగా జరుగలేదు. అన్ని అర్హతలున్నా నా రుణం మాఫీ కాలేదు. బొంరాస్‌పేట ఎస్‌బీఐలో రూ.80 వేలు పంటల సాగుకు తీసుకున్నా. రుణమాఫీకి అన్ని అర్హతలున్నా మూడు జాబితాల్లోనూ నా పేరు రాలేదు. ఎవరిని అడిగినా సరైన సమాధానం లేదు. ప్రతి రైతూ రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తీరా అమలుకు వచ్చే సరికి అనేక కొర్రీలు పెట్టి.. కొందరికే మాఫీ చేసింది. ప్రభుత్వం అందరి రుణాలను మాఫీ చేయాలి **-కారేగారి శ్రావణ్‌గౌడ్, బొంరాస్‌పేట**